క్లుప్తంగా

యోగా విజేతను అభినందించిన విప్



అభినందిస్తున్న విప్

రామకృష్ణాపూర్: ఈ నెల 22నుంచి 24వరకు హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన బొక్కలగుట్ట గ్రామానికి చెందిన చింతకింది రాహూల్‌ను ప్రభుత్వ విప్ బాల్కసుమన్ శుక్రవారం క్యాతనపల్లిలోని ఎమ్మెల్యే స్వగృహంలో ప్రత్యేకంగా అభినందించారు. శాలువా కప్పి సన్మానించారు. మున్ముందు మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మందమర్రిరూరల్: మందమర్రి పట్టణంలోని విద్యుత్ లైన్ మరమ్మతు వల్ల శనివారం ఉదయం 10గంటల నుంచి రెండు గంటల వరకు పాలచెట్టు, దీపక్‌నగర్, శ్రీపతినగర్, దొరలబంగ్లా, ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి గమనించి సహకరించగలరని కోరారు.

'కేటీఆర్ పర్యటనను బహిష్కరించాలి'

రామకృష్ణాపూర్: ఈ నెల 1న మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలకు విచ్చేస్తున్న రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను ఈ ప్రాంత ప్రజలు బహిష్కరించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు ముజాహిద్, బింగి శివకిరణ్ పిలుపునిచ్చారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చనందునా, ప్రజలే మంత్రి పర్యటనను బహిష్కరించాలన్నారు. నాయకులు ఇందాస్, సాయి, శ్రీనివాస్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవ ఆరోగ్య శిబిరానికి స్పందన



ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

చెన్నూర్: నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భవ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రాంలాల్‌గిల్డా అన్నారు. చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆయుష్మాన్ భవ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడారు. వైద్య శిబిరంలో చిన్నారులతో పాటు, స్త్రీ సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఎంపీపీ మంత్రి బాపు, జెడ్పీటీసీ మోతె తిరుపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, వైద్యులు పాల్గొన్నారు.

'బెల్లంపల్లి టికెట్ మాదిగలకే ఇవ్వాలి'

బెల్లంపల్లి: రానున్న ఎన్నికల్లో బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకే టికెట్ ఇచ్చి పోటీలో దింపాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య డిమాండ్ చేశారు. బెల్లంపల్లి టికెట్‌ను మాదిగలకు ఇవ్వాలని శుక్రవారం డిమాండ్ చేస్తూ పుర వీధుల మీదుగా మోటారు సైకిళ్లతో ర్యాలీ చేశారు. కాంటా చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు మల్లారపు చిన్నరాజం, మురళి, రాజలింగు, శేఖర్, శంకర్, రాజ్‌కుమార్, కృష్ణ, అరుణ్, ఉదయ్, రామకృష్ణ, రాంచందర్, రాజేష్ పాల్గొన్నారు.

'వారానికొకసారి సదరం క్యాంప్ నిర్వహించాలి'

మంచిర్యాలటౌన్: దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు వారంలో ఒకరోజు సదరం క్యాంపును నిర్వహించాలని హీల్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చుంచు రాజ్‌కిరణ్, వైస్ చైర్మన్ గాజుల ముఖేశ్ గౌడ్, డాక్టర్ రమణ, నీలి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసరాపై ఆధారపడి జీవించే దివ్యాంగులకు నెలకు ఒకసారి స్లాట్ బుకింగ్ చేపట్టడం, 200మందిని కూడా చూడడం లేదని, పాతవాటిని రెన్యువల్ చేయడం లేదన్నారు. ప్రతి వారం ఒకసారి సదరం క్యాంపును నిర్వహించి, స్లాట్ బుకింగ్‌లో రెన్యువల్ వారికి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



వేషధారణలో చిన్నారులు

మంచిర్యాలఅర్బన్: జిల్లా కేంద్రంలోని చింతపండువాడలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పూజలందుకున్న సిద్ధి వినాయక శోభాయాత్ర, నిమజ్జనం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. వర్షంతో శోభాయాత్ర ఆలస్యంగా ప్రారంభం కాగా బ్యాండు మేళాల మధ్య యువత, చిన్నారుల నృత్యం ఆకట్టుకుంది. భారీ విగ్రహం కావడంతో వినాయకుడి శోభాయాత్ర నెమ్మదిగా పట్టణ పురవీధుల మీదుగా సాగింది. అనంతరం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. 24ఏళ్లుగా అత్యంత వైభవంగా వినాయకుడి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జగ్గారి సుమతి, కమిటీ సభ్యులు సంజీవ్, నాగరాజ్, గోంగ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి: విద్యానిధి పాఠశాల ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుడి వేషధారణతో పాటు, పలు రూపాల్లో వేసిన పాత్రలు అలరించాయి. నృత్యం, కోలాటాలతో ఊరేగించి పాఠశాల నిర్వాహకులు సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించి సమీప ప్రాణహిత నదిలో నిమజ్జనం చేశారు.

దండేపల్లి: మండల కేంద్రంతో పాటు, మండలంలోని మేదరిపేటలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన గణనాథులను శుక్రవారం నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి ముందు విగ్రహాలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్ర ముందు యువకులు, మహిళలు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణేశ్ శోభాయాత్ర సమయంలో జోరువాన కురవగా, మహిళలు, యువతీ యువకులు తమ ఉత్సాహాన్ని ఆపుకోలేక, వానలో తడుచుకుంటూ నృత్యాలు చేశారు.



వినాయకుడి వేషధారణలో బాలుడు



వర్షంలో తడుస్తూ, నృత్యం చేస్తున్న భక్తులు



దండేపల్లిలో శోభాయాత్ర



మంచిర్యాల జిల్లా కేంద్రంలో...

ప్రశాంతత ఉన్నచోటే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే దివాకర్‌రావు

నస్పూర్: ప్రశాంతత ఉన్నచోటే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే దివాకర్‌రావు తెలిపారు. నస్పూర్ పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. మంచిర్యాల నియోజకవర్గం ప్రస్తుతం ప్రశాంతంగా ఉదని, అందువల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అభివృద్ధి పనులు కొనసాగాలంటే సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలబడి, మళ్లీ బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్లు వంత తిరుపతి, కుర్మిళ్ల అన్నపూర్ణ, బండి పద్మ, బేర సత్యనారాయణ, బౌతు లక్ష్మి, మర్రి రాజమౌళి, నాయకులు హైమద్, సురేందర్‌రెడ్డి, రామస్వామి, జక్కుల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం

లక్సెట్టిపేట: మండలంలోని పోతపల్లి గ్రామానికి వెళ్లాల్సిన ప్రధాన రహదారి మధ్యలో ఉన్న వాగుపై ఇటీవల మంజూరైన బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దివాకర్‌రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. డీఎంఎఫ్‌టీ నిధులు రూ.రెండు కోట్ల ఇరవై లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అన్నం మంగ, సర్పంచ్ ఆసాది పురుషోత్తం, నాయకులు కలాల రమేష్, సురేష్, చుంచు రవి పాల్గొన్నారు.

కళావేదిక ప్రారంభం

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని 6వ వార్డు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రూ.8లక్షల సీడీపీ నిధులతో నిర్మించిన కళావేదికను శుక్రవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ అంకం నరేశ్, ప్రకాశ్ నాయక్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

విగ్రహం ప్రతిష్ఠించాలని వినతి

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలో మహాత్మాజ్యోతిబాపూలే విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని బీసీ ఐక్యవేదిక నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దివాకర్‌రావును శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఒడ్డెపల్లి మనోహర్, సామాజిక న్యాయవేదిక జిల్లా కన్వీనర్ రంగు రాజేశం, నాయకులు కనుకుట్ల మలయ్య, సమ్ము రాజన్న, బుద్దే చంద్రమౌళి, మిడివెల్లి రాజ్‌కుమార్, వెంకటేశం, రాజేశం, శంకరయ్య, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం దొనబండ నుంచి పెద్దంపేటకు వెళ్లే రహదారిలో నూతనంగా నిర్మించే కల్వర్టు స్లాబ్ నిర్మాణ పనులతో పాటు రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ నహీంపాషా, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

'మాట ఇచ్చి తప్పడం కేసీఆర్‌కు అలవాటే'

బెల్లంపల్లి: మాట ఇవ్వడం, ఇచ్చిన తర్వాత విస్మరించడం రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు సర్వసాధారణమేనని రాష్ట్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు గడ్డం వినోద్ విమర్శించారు. బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు , ఆశవర్కర్ల దీక్ష శిబిరాలను శుక్రవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సూరిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు మల్లయ్య, బెల్లంపల్లి, కాసిపేట, తాండూర్ మండలాల కాంగ్రెస్‌అధ్యక్షులు సింగతి సత్యనారాయణ, రత్నం ప్రదీప్, ఎండీ ఈసా, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి వినోద్

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

జైపూర్: ఉమ్మడి జైపూర్ మండల మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని కోరుతూ శుక్రవారం సమ్మెకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జైపూర్ మండల మధ్యాహ్న భోజన కార్మికులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జైపూర్, భీమారం మండలాల అధ్యక్షులు మనుబోతుల మధునమ్మ, రంగు సరిత, కార్మికులు గురువమ్మ, రాజేశ్వరి, చిన్నక్క, దుర్గమ్మ, సరిత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈవో కార్యాలయం ఎదుట సమ్మెకు దిగారు. కార్మికులు మాట్లాడుతూ.. 25ఏళ్లగా పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీస వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించలేదన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ చెన్నూర్ డివిజన్ ఉపాధ్యక్షుడు కుమార్, నాయకులు నగేశ్, పోసక్క, రాణి, విజయ, సమ్మక్క, లక్ష్మక్క, సారక్క, బూదక్క పాల్గొన్నారు.



భీమారంలో నిరసన తెలుపుతున్న మహిళలు

భీమారం: మండలంలోని వివిధ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులు శుక్రవారం సమ్మె చేపట్టారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఎదుట నిరసన తెలిపారు.

సెక్యూరిటీ జీఎం కు సన్మానం

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియా పర్యటనకు వచ్చిన సెక్యూరిటీ జీఎం బీఆర్ దీక్షితులను ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయంలో శుక్రవారం జీఎం సంజీవరెడ్డి ఆయనను శాలువతో సత్కరించారు. సెక్యూరిటీ జీఎం ఏరియా అధికారులతో ఆస్తుల రక్షణపై సమీక్ష నిర్వహించారు. సెక్యూరిటీ పోస్టులు, సిబ్బంది, ఆస్తుల పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అరవిందరావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి మురళీమోహన్, డెప్యూటీ పర్సనల్ మేనేజర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ పీఓ ప్రకాష్ రావు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

బెల్లంపల్లి: పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై తగిన శ్రద్ధ వహించాలని బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పారిశుధ్య కార్మికులు రోగాల బారిన పడకుండా ఉండాలనే ఉద్దేశంతో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజువారీగా ఆహార నియమాలు పాటించాలని సూచించారు. ఆరు నెలలకోసారి బీపీ, షుగర్ తదితర వ్యాధుల చెక్ చేసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని వివరించారు. మున్సిపల్ తరఫున కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తామని స్పష్టం చేశారు. అనంతరం సిబ్బందిని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి పరీక్షించారు. అవసరమైన సిబ్బందికి మాత్రలు అందజేసి, ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సమ్మయ్య, కౌన్సిలర్లు బండి ప్రభాకర్, సముద్రాల లావణ్య, ఇన్‌చార్జి శానిటరి ఇన్‌స్పెక్టర్ సునీల్, పర్యావరణ ఇంజనీర్ సంతోశ్, టీఎంసీ దుర్గయ్య, ఆర్పీలు, శానిటేషన్, మెడికల్‌సిబ్బంది పాల్గొన్నారు.



ముగ్గులు పరిశీలిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్

మహిళలకు ముగ్గుల పోటీలు

బెల్లంపల్లి: స్వచ్ఛత లీగ్ 2.0, స్వచ్ఛత హై సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మహిళల నుంచి స్పందన లభించగా తీరైన రకాల ముగ్గులు వేసి మగువలు అలరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు సముద్రాల లావణ్య, తుంగపల్లి సుజాత, కెంశెట్టి సరిత, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు శ్రీలత, టీఎంసీ దుర్గయ్య, సీఓ కిశోర్, ఆర్పీలు, ఓబీలు, మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్ర అథ్లెటిక్ పోటీలకు మిమ్స్ విద్యార్థుల ఎంపిక

మంచిర్యాలఅర్బన్: లక్సెట్టిపేట ఎంజేపీ క్రీడా మైదానంలో ఈ నెల 14న నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచి స్థానిక మిమ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-16విభాగంలో షార్ట్‌పుట్‌లో మనీప్రియ, ఎస్ గ్రీష్మ ప్రతిభ కనబరిచారు. ఈ నెల 30నుంచి అక్టోబర్ 1వరకు కరీంనగర్ మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొంటారని అథ్లెటిక్ సెక్రటరీ మారయ్య తెలిపారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసురాజు, డైరెక్టర్లు ఉపేందర్‌రెడ్డి, శ్రీధర్ రావు, విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ శైలజ, వ్యాయామ ఉపాధ్యాయులు విజయ్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

దండేపల్లి: మండల కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో గల దట్టమైన అటవీ ప్రాంతంలోని పెద్దయ్య దేవుని ఆలయ పరిసరాల్లో అటవీ శాఖ అధికారులు శుక్రవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో గల ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. ఈ సందర్భంగా తాళ్లపేట ఇన్‌చార్జి రేంజి అధికారి పోచమల్లు మాట్లాడుతూ.. పెద్దయ్య దేవుడి దర్శనానికి వచ్చే భక్తులు, ప్లాస్టిక్ సంచులు, బాటిల్స్‌ను వెంట తేవద్దని, వాటిని తెచ్చి అటవీ ప్రాంతంలో పడేయడంతో, వన్యప్రాణులకు హానీ కలుగుతుందన్నారు. భక్తులు నిబంధనలు తప్పక పాటించి సహకరించాలన్నారు. బీట్ అధికారులు హన్మంతరావు, అనిల్, పెద్దయ్య ఆలయ పూజారులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేస్తున్న ఫారెస్టు సిబ్బంది

జన్నారం డివిజన్‌లో స్వచ్ఛత పక్వాడ

జన్నారం: టైగర్ కన్జర్వేషన్ అథారిటీ సూచన మేరకు దేశంలోని టైగర్ జోన్‌లలో నిర్వహిస్తున్న స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జన్నారం అటవీ డివిజన్‌లో అటవీ అధికారులు ప్లాస్టిక్ వస్తువులను ఏరి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో రేంజ్ అధికారి హఫీజోద్దీన్ , జన్నారం, ఇందన్‌పల్లి రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోమా రెస్టారెంట్ ప్రారంభం



రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ అగుమంచి రాణి, గిరిబాబు దంపతులు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణంలోని లక్సెట్టిపేట రోడ్డులోని హైలైఫ్ హోటల్‌లో అధునాతన వసతులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోమా రెస్టారెంట్‌ను శుక్రవారం హైలైఫ్ చైర్మన్ గిరిబాబు, డాక్టర్ అగుమంచి రాణి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరి బాబు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌లో ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలకు సంబంధించిన అన్ని రకాల మంచి రుచికరమైన ఘుమఘుమలాడే స్పైసీ టేస్టీ వంటకాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో హైలైఫ్ సిబ్బంది, ఆరోమా రెస్టారెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

పాతమంచిర్యాల: విషజ్వరాలు అదుపుచేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రాళ్లపేట, హనుమాన్‌నగర్, గణేశ్‌నగర్ వార్డుల్లో సీపీఎం నాయకులు శుక్రవారం పర్యటించారు. వార్డుల్లో వ్యాధుల బారిన పడిన వారిని పరామర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, దూర్కెమోహన్ ఉన్నారు.

అవగాహన

పాతమంచిర్యాల: సత్యశోధక్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జాఫర్‌నగర్ 30వ వార్డులో శుక్రవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కుల వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లాల్‌కుమార్, అరుణోదయ సమితి జిల్లా కార్యదర్శి మల్లన్న, నాయకులు పాపారావు, శంకరయ్య, సమ్మయ్య, యాదగిరి, శ్రీనివాస్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కోటపల్లి: ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె 5వ రోజుకు చేరింది. ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో విజయ, శ్రీదేవి, భాగ్య,రాజేశ్వరి పాల్గొన్నారు.

వినూత్నంగా అంగన్‌వాడీల నిరసన

కాసిపేట: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండలకేంద్రంలో బోనాలతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. డిమాండ్‌లు పరిష్కరించే వరకు ఆందోళనలు, నిరసనలు ఉధృతం చేయనున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీల పోరాటానికి అండగా ఉంటాం

జన్నారం: సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపి అండగా ఉంటుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు అన్నారు. మండలం కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు నిర్వహిస్తున్న సమ్మెలో శుక్రవారం పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఫసీఉల్లా, మాజీ ఎంపీపీ శంకరయ్య, సీనియర్ నాయకులు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.



దండేపల్లి: భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు

దండేపల్లి: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా దండేపల్లిలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, భిక్షాటన చేసి నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్త వార్తలు

శివ గణేశ్ మండలి కార్యకర్త కుటుంబానికి సాయం

మంచిర్యాలటౌన్: పట్టణంలోని 17వ వార్డుకు చెందిన శివ గణేశ్ మండలి కార్యకర్త గంట రాజం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మండలి సభ్యులు మృతుడి ఇద్దరు కూతుళ్ల పేరు మీద రూ.80వేల చొప్పున, రూ.1.60లక్షలను బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆసరాగా నిలిచారు. ఆయా బాండ్లను మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పూదరి సునిత, పూదరి ప్రభాకర్, మండలి సభ్యులు కొంపల్లి శ్రీనివాస్, ఆడెపు సంతోశ్, మెండ శ్రీనివాస్, ఈగ రమేశ్, కొంగ బాలాజి, సభ్యులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

మంచిర్యాలటౌన్: చిన్నారులు, గర్భిణులు ఆరోగ్యవంతంగా ఉండేందుకు గాను సరైన పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీవో విజయలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని అశోక్‌రోడ్డులో శుక్రవారం పోషణ్ మహాలో భాగంగా సెక్టార్ లెవల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 22అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించిన అనంతరం, పోషకమాసం కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులకు టిఫిన్ బాక్సులు అందించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, పోషణ్ అభియాన్ అధికారి సతీశ్ పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలకు గుర్తుగా..

భీమిని: కన్నెపల్లి మండల కేంద్రంలోని తపాలాశాఖ ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలకు గుర్తుగా 'మేరా మిట్టి–మేరా దేశ్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్యనారాయణ, సర్పంచ్ సురేఖ, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

నస్పూర్: పట్టణంలోని 8, 10, 11, 12, 20, 23వార్డుల్లో శుక్రవారం కొక్కిరాల రఘుపతిరావు ట్రస్ట్ సెక్రటరీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ బతుకమ్మ కానుకగా చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బండారి సుధాకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ల వేణు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖలీద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సైన్స్ పై అవగాహన

శ్రీరాంపూర్: విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పించాలని, జిల్లా స్థాయి జిజ్ఞాస సంచార ప్రయోగశాల నిర్వాహకులు సాయి కుమార్, సంపత్ తెలిపారు. నస్పూర్ మండలంలోని సింగపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు సైన్స్ ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తాండూర్: గ్రామీణులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సూచించారు. మండలంలోని అచ్చులాపూర్ గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. పంచాయతీ పరిధిలో ఉన్న మల్టీలేయర్ అవెన్యూ ప్లాంటేషన్, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనం, ఉపాధిహామీ పథకం, 'మనఊరు మనబడి' పథకంలో భాగంగా పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి క్రాంతి కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వాసుదేవ్, టీపీ ప్రసాద్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

కేటీఆర్ సభకు తరలిరావాలి

భీమారం: అక్టోబర్ 1న కేటీఆర్ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్ కోరారు. మండల పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.